పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు వర్ధం పర్వతాలు

డీఎంహెచ్‌వోకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 19: జిల్లాలో ఆశా వర్కర్లకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌర్వ అధ్యక్షుడు వర్ధం పర్వతాలు మాట్లాడుతూ.. ఆశా వర్కర్లకు నెలకు రూ.18వేలు వేతనం ఇవ్వాలని, ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా వైద్యాధికారిని స్వరాజ్యలక్ష్మికి అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, పొదిల రామయ్య, కొంపల్లి అశోక్, ఐద్వా జిల్లా కార్యదర్శి గీత, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు మధు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కళావతి, ప్రధాన కార్యదర్శి చెన్నమ్మ, స్వప్న, శ్రీదేవి, వసుంధర, శివలీల, శకుంతల, మాణిక్యమ్మ, మమత తదితరులు పాల్గొన్నారు.

సోలార్ ఫుడ్స్ ప్రారంభం

సోలార్ ఫుడ్స్‌ను ప్రారంభిస్తున్న ఎంపీడీవో నాగేంద్రం

పెద్దకొత్తపల్లి, మార్చి 19: జిల్లా కేంద్రంలోని మొదటి సారిగా మండలంలోని బుధవారం సోలార్ ఫుడ్స్‌ను ఎంపీడీవో నాగేంద్రం ప్రారంభించారు. డీబీఎస్ మద్దతుతో యూనైటెడ్ ఆఫ్ హైదరాబాద్ సహకారంతో మండల గ్రామీణ మాహిళ సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. రకాల చిరు ధాన్యల పుడ్స్‌ను విద్యుత్ యంత్రాలు లేకుండా సోలార్‌తో తయారు చేస్తున్నారు. దీంతో విద్యుత్ ఖర్చు ఆదా కావడంతో పాటు పర్యావరణ నష్టం ఉండదన్నారు. అలాగే ఆర్గానిక్ పద్ధతిలో తయారు చేయబడే పుడ్స్‌కు పూల్ డిమాండ్ ఉంటుందన్నారు. సజ్జలు, రాగులు, కొర్రలు, జొన్నలు, శనగపప్పు తదితర చిరు ధాన్యలతో స్వీట్స్ తయారు చేసి మార్కెట్ చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ దండు నర్సింహ, మాజీ సర్పంచ్ జక్కుల నర్సింహ, మాజీ మండల అధ్యక్షుడు నాగరాజు, ఏపీఎం అరుణ, సీసీ మన్యానాయక్, విజేందర్ ఉన్నారు.

పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈవో

విద్యార్థుల ప్రతిభను పరిశీలిస్తున్న ఎంఈవో

ఉప్పునుంతల, మార్చి19: మండలంలోని రాయిచెడ్, పెనిమిళ్ల, గువ్వలోనిపల్లి, లత్తీపూర్ ప్రాథమిక పాఠశాలలను బుధవారం ఎంఈవో చంద్రశేఖర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల రికార్డులు, విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో సులభ పద్ధతిలో బోధించాలన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ క్యాంప్‌ను ప్రారంభించిన ఏఎస్పీ

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 19: మండలంలోని చందుబట్లలో నిర్వహించిన జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) ప్రత్యే క శిబిరాన్ని అడిషనల్ ఎస్పీ సీహెచ్.రామేశ్వర్ ప్రారంభించారు. స్థానిక ప్రభుత్వ సైన్స్ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయాన మాట్లాడుతూ.. విద్యార్థులు గ్రా మంలో ఇంటింటికెళ్లి అక్షరాస్యతపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రస్తుతం సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాల్సినవసరం ఉందని చెప్పారు. ముఖ్యంగా యువత సైబర్ మోసాలకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అంజయ్య, పంచాయతీ సెక్రటరీ అన్వేష్, కో-ఆర్డినేటర్ రామకృష్ణరావు, కోదండరాములు, దశరథం, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

దివ్యాంగులను గౌరవించాలి

మాట్లాడుతున్న ఏసీపీ శ్రీరామ్ ఆర్య

తాడూరు, మారిచ 19: రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లా చైర్మన్, సెక్రటరీ ఆదేశాల మేరకు బుధవారం పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన నాల్సా లీగల్ సర్వీసెస్ పర్సటే విత్ మెంటల్ ఇల్‌నెస్ అండ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చువల్ డిజబులిటీస్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏసీపీ శ్రీరామ్ ఆర్య హాజరై మాట్లాడుతూ.. దివ్యాంగులను వైకల్యం కారణంగా చిన్న చూపు చూడొద్దని, సామాన్య వ్యక్తుల వలె వారిని గౌరవించాలన్నారు. వయోజన విద్యను అందించి ఉపాధి అవకాశాలను కల్పించి వడ్డీ లేని రుణాలు అందించాలన్నారు. దివ్యాంగులు కోసం టోల్ ఫ్రీ నెంబరు 14416కు ఫోన్ చేసి రక్షణ పొందాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పవన్ కుమార్, పారా లీగల్ వలంటీర్ అరుణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్ల పంపిణీ

కల్వకుర్తి, మార్చి 19: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదోతరగతి విద్యార్థులకు బుధవారం రుక్కులు, ఆనంద్‌గౌడ్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లను అందజేశారు. పదోతరగతి రాయబోతున్న విద్యార్థులకు వారు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల చైర్‌పర్సన్ మహమూదాబేగం, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, పాఠశాల హెచ్‌ఎం ప్రసూన, జిల్లా జాగృతి అధ్యక్షుడు గణేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్, మార్చి 19: పట్టణంలోని గాంధీ స్మారక ఉన్నత పాఠశాలలో బుధవా రం ఆవోపా ఆధ్వర్యంలో లెక్చరర్ కుడికిళ్ల రవి కుమార్, వాస రాఘవేంద్ర, ఆవోపా అధ్యక్షుడు ఎస్ ప్రేమ్ కుమార్ పదోతరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు అందజేశా రు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ.. పదోతరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించేందుకు విద్యార్థులు శ్ర మించాలన్నారు. ఉన్నత చదువులకు పదోతరగతి పరీక్షలు చాలా కీలమైనవి అని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆవోపా నాయకులు రవి, ప్రదీప్, శ్రీనివాసులు, సుదర్శన్ శెట్టి, స్వామి, వాసవి వనిత సభ్యులు రాధిక, కుసుమ, హారిక తది తరులు పాల్గొన్నారు.

కల్వకుర్తిలో ప్యాడ్లు పంపిణీ చేస్తున్న హెచ్‌ఎం

ఇ-హెచ్ఎంఐఎస్ మాడ్యుల్ పై శిక్షణ

- డీఎంహెచ్‌వో కేవీ స్వరాజ్యలక్ష్మి

సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి

నాగర్‌కర్నూల్‌టౌన్/ నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 19: జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కేవీ స్వరాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఇహెచ్ఎంఐఎస్ పోర్టల్‌పై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎలక్ట్రానిక్ హెల్త్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం పోర్టల్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలియజేశారు. మొదట అవుట్ పేషెంట్ మాడ్యుల్‌లో రోగి ఆధార్‌కార్డు నంబర్ ఎంట్రీ చేయాలని, ఐడీ కార్డు లేని రోగులకు మాన్యువల్‌గా వివరాలను నమోదు చేయాలన్నారు. వైద్యాధికారి మాడ్యుల్‌లో రోగుల అనారోగ్య సమస్యలు ఏ ల్యాబ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు, ఏ మందులు ఎన్ని రోజులు ఇవ్వాలి అనే వివరాలు నమోదు చేయాల్సి ఉంది. రోగుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో రోగి వేరే ఏ దవాఖానకు వెళ్లిన ఆ రోగి ఇంతకుముందు అనారోగ్య సమస్యలు చికిత్స వివరాలు ఆన్‌లైన్‌లో లభిస్తాయి. ఈ పోర్టల్‌లో నమోదు చేయడంతో ఏ ప్రాంతంలో ప్రజలు ఏ అనారోగ్య సమస్యల వలన బాధపడుతున్నారు ఏ మందులు ఎక్కువగా వినియోగిస్తున్నారనే వివరాలు తెలియడంతో ముందు ప్రభుత్వానికి సరైన కార్యాచరణ ప్రణాళిక చేయడానికి సులభతరం అవుతుందన్నారు. కార్యక్రమంలో ప్రొగ్రామ్ అధికారి డాక్టర్ రవికుమార్, ఎఫ్ఎంఎస్ సర్వీస్ ఇంజనీర్ నరేశ్, డీడీఎంలు సందీప్, నవీన, జిల్లా ఫార్మసీ సూపర్‌వైజర్ సురేశ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఫార్మాసిస్టులు, పర్యవేక్షణ సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

ప్యాకెట్లను పంపిణీ చేస్తున్న వైద్యాధికారిణి

ఉప్పునుంతల, మార్చి19: మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఉపాధిహామీ కూలీలకు వైద్యాధికారిణి స్వప్న ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి మాట్లాడుతూ.. ఎండ తీవ్రత అధికంగా ఉందని కూలీలు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శిబిరంలో పనిచేసే కూలీలు తప్పని సరిగా వడదెబ్బ తగలకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్‌లాల్, ఎంపీహెచ్‌వో మధునాయక్, సూపర్‌వైజర్ ప్రభావతి, ఏపీవో సుదర్శన్‌గౌడ్, స్టాఫ్‌నర్స్ ఊపత్ తదితరులు పాల్గొన్నారు.

ఆశ కార్యకర్తలకు వేతనాలను పెంచాలి

కొల్లాపూర్, మార్చి 19: ఆశ కార్యకర్తలకు వేతనాలను పెంచాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి డి.ఈశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన పట్టణంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ బడ్జెట్‌లో ఆశ కార్యకర్తలకు జీతాలు పెంచుతామనే ఆశచూపి కాంగ్రెస్ ప్రభుత్వం ఆశ కార్యర్తలను మోసం చేసిందన్నారు. ప్రభుత్వం స్పందించి వారికి కనీస వేతాలను పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

పట్టుబడిన బియ్యానికి బహిరంగ వేలం

కల్వకుర్తి, మార్చి 19: జిల్లాలో 6ఏ కేసుల్లో స్వాధీనం చేసుకున్న బియ్యానికి ఈ నెల 22న వేలం నిర్వహిస్తున్నామని ఫౌరసరఫరాల శాఖ అదనపు కలెక్టర్ చెప్పారు. పేదలకు పంపిణీ చేసే ప్రభుత్వ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా 981.55 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నామని ఆయన చెప్పారు. బియ్యానికి ఈ నెల 22న మధ్యాహ్నం మూడు గంటలకు జిల్లా సివిల్ సప్లయ్ కార్యాలయంలో వేలం వేస్తున్నట్లు అదనపు కలెక్టర్ వివరించారు. ఆసక్తి కలిగిన వారు రూ.5లక్షల డీడీని జిల్లా సివిల్ సప్లయ్ అధికారి పేరిట తీసి బహిరంగ వేలంలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

26న కు.ని వైద్యశిబిరం

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 19: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో ఈ నెల 26 ఉదయం 11గంటలకు పురుషులకు ఎలాంటి కుట్టు కోతలేని ఎన్ఎస్‌వీ వ్యాసెక్టమి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ శిబిరం నిర్వహిస్తున్నట్లు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్.రఘు తెలిపారు. ఆపరేషన్ చేయించుకోదలచిన మగవారు తమ వెంట ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీ, సెల్ నెంబరుతో హాజరు కావాలన్నారు. వివరాలకు 901493 2408ను సంప్రదించాలన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థినుల ప్రతిభ

విద్యార్థినులతో ఉపాధ్యాయులు

ఉప్పునుంతల, మార్చి19: కరాటే పోటీలలో మండలంలోని వెల్టూర్ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనబరచి పథకాలు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ యామిని తెలిపారు. మంగళవారం హైదరాబాద సుమంగళి గార్డెన్స్‌లో నిర్వహించిన ఓపెన్ నేషనల్ కరాటే పోటీల్లో విద్యార్థినులు బింధు, లావణ్య, శివాని, రాణి, వర్ష, నాగవైష్ణవి, జ్యోష్ణ, సాక్షిక, శ్వేత పథకాలు సాధించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థినులను పాఠశాల ఉపాధ్యాయులు, మాస్టర్ శ్రీశైలం తదితరులు అభినందించారు.

ఘనంగా పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు

అచ్చంపేటలోమాట్లాడుతున్న జీహెచ్‌ఎం బాలస్వామి

కల్వకుర్తిలో..

కొల్లాపూర్‌లో..

కల్వకుర్తిరూరల్, మార్చి19: పదోతరగతి వార్షిక పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాల, తల్లి తండ్రులకు మంచి పేరును తీసుకురావాలని తోటపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం విష్ణుమూర్తి అన్నారు. బుధవారం మండలంలోని తోటపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ.. విద్యార్థులు పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలన్నారు. కార్యక్రమంలో పీడీ పుర్ణచంద్, ఉపాధ్యాయులు విజయ్‌భాస్కర్‌రెడ్డి, శ్రీనయ్య, మల్లేశ్, బల్‌రాం, మంజుల, రమేశ్, జంగయ్య,రాజేందర్, రాజు, పీఎస్ హెచ్‌ఎం రామలింగం తదితరులు ఉన్నారు.

కొల్లాపూర్‌లో..

కొల్లాపూర్ రూరల్, మార్చి 19: పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం హెచ్‌ఎం బంగారు శోభారాణి ఆధ్వర్యంలో పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం బం గారు శోభారాణి మాట్లాడుతూ.. విద్యార్థులు కష్ట పడి చదివి మొదటి స్థానంలో మార్కులు సాధించి పాఠశాలకు, తమ తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

ఉప్పునుంతలలో..

ఉప్పునుంతల, మార్చి19: మండలంలోని పెనిమిళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని పాఠశాల హెచ్‌ఎం నర్సింహ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ సంద ర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ.. విద్యార్థులు ఏలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి వందశా తం ఉత్తీర్ణత సాధించి గ్రామానికి, పాఠశాలకు, తల్లిదం డ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేటరూరల్, మార్చి19: రాబోయే పరీక్షల్లో పదోతరగతి విద్యార్థులు మంచి ఫలితాలను సాధించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురా వాలని జెడ్పీహెచ్ఎస్ జీహెచ్‌ఎం బాలస్వామి అన్నారు. మండలంలోని ఐనోల్ జెడ్పీహెచ్ఎస్ పదోతరగతి వి ద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించగా ఆయన హాజ రై మాట్లాడారు.. జీవితంలో వేసే తొలి అడుగు జాగ్రత్తగా వేయాలని, పరీక్షల్లో విద్యార్థులు ఎలాంటి తప్పులు చేయ కుండా వ్యవహరించాలన్నారు. ఉపాధ్యాయులు నాను, శ్రీనివాస్‌గౌడ్, నాగరాజు, రాములు, బలరాం, తుకారం, శంకర్, సూర్య నారాయణ, రవి పాల్గొన్నారు.

తూతూమంత్రంగా సామాజిక తనిఖీ

పెంట్లవెల్లిలో ఉపాధి హామీ తనిఖీ నిర్వహిస్తున్న పీడీ రాజేశ్వరి

పెంట్లవెల్లి, మార్చి 19: ఉపాధి హామీ పథకంలో భాగంగా చేసిన అభివృద్ధి పనులపై బుధవారం మండల కేంద్రంలో కార్యాలయ ఆవరణంలో ఉపాధి హామీ పీడీ రాజేశ్వరి అధ్యక్షతన సామాజిక తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. ఉపాధి హామీలో నిర్వహించిన వివిధ పనుల్లో గ్రామాల వారీగా జరిగిన పనులపై సమగ్ర విచారణ చేపట్టారు. గ్రామాల వారీగా జరిగిన అవినీతిపై రూ.77,858 రికవరీ చేసినట్లు పీడీ తెలిపారు. గ్రామాల్లో భారీ మొత్తంలో అవినీతి జరిగిన అధికార పార్టీ నాయకులు కనుసన్నలతో తూతూమంత్రగా అవినీతి భాగోవతాన్ని నీరు గార్చారని కూలీలు బహిరంగంగా విమర్శిస్తున్నారు. కార్యక్రమంలో ఉపాధి హామీ తనిఖీ అధికారులు, ఎంపీడీవో దేవేంద్ర పాల్గొన్నారు.

పసిపిల్లలపై కనికరం లేని తల్లిదండ్రులు

పసిపిల్లలతో మహిళ శిశు సంక్షేమ అధికారులు

పెద్దకొత్తపల్లి, మార్చి 19: అమ్మనాన్నలతో ఆటపాటలతో చిట్టిచిట్టి అడుగులతో గడపాల్సిన పసిపిల్లలకు పెద్దకష్టం వచ్చింది. ఆకలి అయితే ఏడవడం తప్పా తెలియని పసికూనలపై కుటుంబ కలహాలు శాపంగా మారాయి. కార్తీక్ 5సం, తిరుపతి, 3, చరణ్ 2, అక్షిత ఏడాది పిల్లలను కనికరం లేకుండా వదలి వెళ్లిన ఘటన పెద్దకార్పాములలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. బుధవారం ఓ మహిళ నలుగురు పిల్లలతో పెద్దకార్పాములకు వచ్చింది. గ్రామంలోని మోహన్‌రెడ్డి ఇంటి వద్ద పిల్లలు తాగడానికి నీళ్లు ఇవ్వాలని అడగడంతో వారు నీళ్లు తెచ్చేలోగా పిల్లలను వదలి వెళ్లింది. అంతకుముందు గ్రామ సమీపంలోని చెరువులో దూకేందుకు వెళ్తే కొంతమంది అడ్డుకొని కౌన్సెలింగ్‌తోపాటు రూ. 200 ఇచ్చి పంపించినట్లు చెప్పారు. గ్రామస్తులు సీడీపీవో వెంకటరమణతోపాటు జిల్లా మహిళా సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి సుదర్శన్, మల్లేశ్, చైల్డ్‌లైన్ కవిత, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ అధికారులు పిల్లలను మహబూబ్‌నగర్ శిశుగృహానికి తరలించారు. పిల్లల్లో చిన్నపాప పేరు అక్షయగా, తండ్రి పేరు శంకర్‌గా చెప్పారు. మిగతా వివరాల కోసం ప్రయత్నిస్తే ఏకధాటిగా ఏడుస్తున్నారు.

చారకొండలో చోరీ

- *బంగారం, నగదు, వెండి అపహరణ*

చారకొండ, మార్చి 19: మండల కేంద్రంలో పట్టపగలే చోరీకి గురైన ఘటన బుధవారం చోటు చేసుకుంది. ఎస్సై శంషోద్దీన్ తెలిపిన కథనం ప్రకారం చారకొండకు చెందిన కొంపల్లి సరిత ఇంటికి తాళం వేసి తాళం చేతులను ఇంటి గద్దెపై పెట్టి బయటికి వెళ్లింది. ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు తాళం తీసి ఇంట్లో చొరబడి డ్రెసింగ్ టెబుల్‌లో ఉన్న 13 గ్రాముల బంగారం నగలు, 30 తులాల వెండి గోలుసులు, రూ. 15వేలు నగదు ఉపహరించుకుని తిరిగి తాళం చేతులను ఉన్న చోటనే ఉంచి వెళ్లినట్లు చెప్పారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

ఆర్థిక సహాయం అందజేత

వంగూరులో ఆసాయం అందిస్తున్న గణేశ్‌రావు

వంగూరు, మార్చి 19: మండల కేంద్రానికి చెందిన పుల్లయ్య (75) అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందాడు. దీంతో గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేనేపల్లి గణేశ్‌రావు నాయకులతో కలిసి మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం కుటుంబ సభ్యులకు వ్యక్తిగతంగా రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు గెల్వయ్య, ఎల్లాగౌడ్, మురళీమధుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వెల్దండలో..

వెల్దండ, మార్చి 19: మండలానికి చెందిన బాదేపల్లి నిరంజన్, మారేపల్లి అలివేలు అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటయ్యగౌడ్ బుధవారం ఇరువురి ఇళ్లకు వెళ్లి వారిని పరామర్శించారు. అనంతరం దవాఖాన ఖర్చుల కోసం బాదేపల్లి నిరంజన్‌కు రూ.10వేలు, మారేపల్లి అలివేలుకు రూ.5వేల చొప్పున అందజేశారు. నాయకులు రషీద్, కిష్టాలు, యాదయ్య, మల్లేశ్ తదితరులు ఉన్నారు.

తాసీల్దార్‌కు గిరిజన నేతల వినతి

తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న గిరిజన నేతలు

చారకొండ, మార్చి 19: ఏప్రిల్ 5 నుంచి కొనసాగనున్న సిరుసనగండ్ల సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో అక్రమాలు జరగకుండా అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘం నేతలు నేనావత్ సరిరాంనాయక్, జామ్లానాయక్, దేవునాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని తాసీల్దార్ సునితకు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో వివిధ దుకాణాలు ఏర్పాటు చేసిన వారి వద్ద ఆలయ అర్చకులు అధికంగా వసూలకు పాల్పడ్డారని, వ్యాపారులకు అనేక ఇబ్బందులకు గురి చేశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు హన్మంత్‌నాయక్, రవినాయక్, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

ఆర్డీవోకు వినతి..

కల్వకుర్తి రూరల్, మార్చి19: పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో బుధవారం ఆర్డీవో శ్రీనుకు దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) జిల్లాధ్యక్షుడు కొమ్ము భరత్ వినతిని అందజేశారు. ప్రస్తుత సమాజంలో దళితులపై దాడులు, అవమానాలు నిత్యం ఏదో ఒక చోట జరుగుతున్నాయని జాతి, కుల వివక్షత నిర్మూలనకు అవసరమైన విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతినెల చివరి రోజుల పౌరహక్కుల దినోత్సవంలో సహపంక్తి భోజనాలు, ఆలయాల ప్రవేశాలు తదితర కార్యక్రమాలను నిర్వహించాలని కోరుతూ.. ఆర్డీవోకు వినతిని అందించారు. కార్యక్రమంలో నాయకులు బీమయ్య, వెంకటయ్య, శ్రీను, రామస్వామి, రాము, శంకర్ పాల్గొన్నారు.

అర్హులకు రుణాలు ఇవ్వాలని వినతి

నాగర్‌కర్నూల్‌టౌన్, మార్చి 19: రాజీవ్ యువ వికాసం రుణాలు రేషన్ కార్డు సంబం ధం లేకుండా అర్హులైన యువతీ, యువకులకు ఇవ్వాలని డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మధు అన్నారు. బుధవారం కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా లక్ష నుంచి నాలుగు లక్షల వరకు రుణాలు ఇస్తామని ప్రకటించిందని, కానీ ఈ రుణాలకు రేషన్ కార్డులో ఉన్న వారికి ఒక్కరికే ఇస్తామని ప్రకటించడం సరి కాదన్నారు. ఇటీవల కాలంలో రేషన్ కార్డు మార్పు చేర్పులకు కొత్త రేషన్ కార్డులకు అవకాశం కల్పించి, రేషన్ కార్డులు ఇవ్వకుండా రుణాలు ఇస్తామనడం సరికాదన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు మల్లికార్జున్, బీరయ్య, మహేశ్ తదితరులు ఉన్నారు.

బ్యాంకును తరలిస్తే అడ్డుకుంటాం

పెద్దకొత్తపల్లి, మార్చి 19: మండలంలోని పెద్దకార్పాములలో 16 గ్రామాలకు అందుబాటులో ఉన్న పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను గ్రామం నుంచి తరలిస్తే అడ్డుకుంటామని బ్యాంక్ ఖాతదారులు అన్నారు. బుధవారం బ్యాంకు మేనేజర్‌ను సాతాని శ్రీనుతోపాటు మరికొంత మంది ఖాతాదారులు కలిసి బ్యాంక్‌ను గ్రామం నుంచి తరలించొద్దని విజ్ఞప్తి చేశారు. బ్యాంక్‌ను ఇతర ప్రాంతాలకు తరలిస్తే వృద్ధులు, బ్యాంకు ఖాతాదారులు ఇబ్బందులను ఎదుర్కొంటారన్నారు. బ్యాంకు పెద్దకార్పాముల గ్రామం నుంచి కదలిస్తే ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో బ్యాంక్ ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక బడ్జెట్

అచ్చంపేటరూరల్, మార్చి19: కాంగ్రెస్ ప్రభుత్వం 2025-06 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశ పెట్టిన బడ్జెట్ రైతులకు,రైతు కూలీలకు వ్యతిరేకంగా ఉందని మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, సింగారం సింగిల్ విండో మాజీ డైరెక్టర్ బోడ నారాయణ అభిప్రాయ పడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అలివికాని మోసపూరిత హామీలను ఎన్నికల్లో గుప్పించి గద్దెనెక్కి ప్రజలు నయవంచన చేస్తున్నారని ఆరోపించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.

NT-330663-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

కారు, మోటరు సైకిల్ ఢీకొని ఒకరి మృతి

తాడూరు, మార్చి 19: పొలం వద్ద నుంచి ఇంటికి వస్తూ రోడ్డు దాటుతుండగా ప్రమాదవశాత్తు ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని గుంతకోడూరు సమీపంలో బుధవారం సాయంత్రం చోటు చేసుకున్నది. వివరాలిలా.. గుంతకోడూరుకు చెందిన చంద్రయ్య (32) పొలం నుంచి ఇంటికి వస్తున్న సమయంలో కల్వకుర్తి, నంద్యాల జాతీయ రహదారిపై వెళ్తున్న సమయంలో ప్రమాదవశాత్తు కల్వకుర్తి నుంచి నాగర్‌కర్నూల్ వెళ్తున్న కారు ఢీకొనడంతో చంద్రయ్య అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారమివ్వడంతో వారు దవాఖానకు తరలించి, వైద్య సేవలందిస్తున్న క్రమంలో పరిస్థితి విషమించి మృతిచెందారు. ఈ సంఘటనకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై గురుస్వామి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

నాగర్‌కర్నూల్ రూరల్, మార్చి 19: మున్సిపాల్ పరిధిలోని దేశిటిక్యాల సమీపంలోని బ్రిడ్జిపై నాగర్‌కర్నూల్ వైపు వస్తున్న స్కూటీని వెనక నుంచి ఓ కారు ఢీకొట్టిందని స్థానికులు తెలిపారు. పెద్దకొత్తపల్లి మండలం ఎంపీడీవో కార్యాలయంలో పని చేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్ మహేందర్ పను లు ముగించుకుని నాగర్‌కర్నూల్ వస్తుండగా దేశిటిక్యాల వద్ద ఈ ఘటన జరిగిందని చెప్పారు. ఈ ప్రమాదంలో అతడి తలకు తీవ్ర గాయాలైయ్యాయి. గుర్తించిన స్థానికులు జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

యువకుడి బలవన్మరణం

లింగాల, మార్చి19: మండలంలోని అంబట్‌పల్లికి చెందిన యువకుడు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను పట్టుకుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన చింతబాబు(30) వ్యవసాయ పొలంలో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ తీగలను పట్టుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతి చెందిన యువకుడు ఇంట్లో తండ్రితో గొడవ పడి క్షణికావేశంతో ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు, రైతులు మృతదేహాన్ని కిందకు దింపారు. మృతుడికి పెండ్లీ కాలేదు.

చేదురుబావితండా యువకుడి ఆత్మహత్య

అచ్చంపేటరూరల్, మార్చి 19: మండలంలోని చేదురుబావితండాకు చెందిన ముడావత్ బాలునాయక్(34) బుధవారం హైదరాదాద్‌లో ఆత్మహత్యకు పాల్పడినట్లు బంధువులు, స్థానికులు తెలిపారు. బతుకుదెరువు కోసం భార్య, ఇద్దరు పిల్లలతో పదేండ్ల కిందట హైదరాబాద్‌కు వలస వెళ్లి ప్రైవేట్ దవాఖానల్లో ల్యాబ్ టెక్నిషన్‌గా జీవనం సాగిస్తున్నాడు. కొంతకాలంగా ఆర్థిక విషయాలపై ఇంట్లో భార్యభర్తలకు గొడవలు జరుగుతుండేవి. తీవ్ర మనస్తాపానికి గురై బుధవారం ఎవరూలేని సమయంలో అద్దె ఇంట్లో ఆత్మహత్యకు పాల్పడారు. మృతుడికి భార్య లక్ష్మి ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహన్ని గ్రామానికి తీసుకొచ్చారు. ఈ విషయమై సిద్దాపూర్ పోలీసులను వివరణ కోరగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

తాడూరు, మార్చి 19: ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకుని కేసునమోదుచేసి ట్రాక్టర్లను సీజ్ చేసిన ఘటన మండలంలోని ఐ తోల్‌లో బుధవారం తెల్లవారుజామున చోటు చేసుకున్నది. ఎస్సైగురుస్వామి తెలిపిన వివరాలిలా.. తిమ్మాజిపేట మండలం పోతిరెడ్డిపల్లికి చెందిన సాయికుమారు, పురుషోత్తంకు చెందిన రెండు ట్రాక్టర్లు అక్రమంగా ఇసుకను నింపుకుని మండలంలోని ఐతోల్‌లో విక్రయిస్తుండగా పోలీసులు పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం నిందితులపై కేసు నమోదు చేసి వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

చారకొండలో..

చారకొండ, మార్చి 19: మండలంలోని గోకారం చెరువు నుంచి అనుమతి లేకుండా అక్రమంగా ట్రాక్టర్‌లో ఇసుక తరలిస్తున్న శేరిఅప్పారెడ్డిపల్లి తూర్పు తండా వద్ద బుధవారం తెల్లవారుజామున పట్టుబడినట్లు ఎస్సై శంషోద్దీన్ తెలిపారు. పట్టుబడిన ఇసుక ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించి ట్రాక్టర్ డ్రైవర్‌పై గణేశ్‌పై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. మండలంలో అక్రమంగా అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.



కల్వకుర్తిలో పోలీస్‌స్టేషన్‌లో పట్టుబడిన ఇసుక ట్రాక్టర్